నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
సోమవారం 13-5-2024 పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం




## విశాఖలో కరెన్సీ కట్టలు

**కారులో రూ.1.5కోట్ల నగదు పట్టివేత**

**-పోలీసుల రాకను చూసి పారిపోయిన నిందితులు**



వివరాలు 2 పేజీల్లో

# విశాఖలో ఓటర్ల ఆందోళన





**విశాఖపట్నం, మే 12 మేజర్‌న్యూస్:** విశాఖలో వైసీపీ నేతలకు ఆదివారం చుక్కెదురైంది. ఓటర్లు వెల్లువలా వచ్చి వారి ఇళ్లను చుట్టుముట్టారు. డబ్బులు పంపిణీ చేస్తేనే వెళ్తామంటూ భీష్మించుకు కూర్చున్నారు. వాస్తవానికి ఓటర్లకు నేతలు తాయిలాలు పంపిణీ కొన్నాళ్ల నుంచీ చేపట్టారు. అయితే విశాఖ తూర్పు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ, గాజువాక అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ మాత్రం తమ కాళ్లచుట్టూ ఓటర్లను రేపు రా, మాపు రా అంటూ తిప్పించుకుంటున్నారు. దీంతో ఒళ్లు మండిన ఓటర్లు ఎంవీవీ, అమర్ ఇంటి చుట్టూ మూగి తమకు డబ్బులివ్వాల్సిందేనంటూ డిమాండ్ చేశారు. జగనన్న ఇచ్చిన డబ్బేగా, మాకెందుకు ఇవ్వరు..మీ జేబులు నింపుకోడానికా మమ్మల్ని తిప్పిస్తున్నారంటూ ప్రశ్నించారు. ఈ ఆందోళన చూసి నేతలు తమ ఇళ్లకు తాళాలు వేయించేసినా ఓటర్లు ఊరుకోలేదు. గేట్లపై నుంచి దూకి ఇళ్లలోకి ప్రవేశించేందుకు చూశారు. తామెప్పుడో డబ్బులు పంపించేశామని నేతలు చెబుతున్నా ఓటర్లు ఊరుకోలేదు. డబ్బులిచ్చేంత వరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. ఈ విషయం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే ఇంత జరుగుతున్నా పోలీసులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరించారు. మరికొందరు నేతల వద్ద కూడా ఇదే పరిస్థితి వస్తుందని ఊహించి ఆయా నేతల ఇళ్లు, కార్యాలయాల్ని ఖాళీ చేయించి, సిబ్బందిని బయటకు పంపించేశారు. ఓటర్లకు ఒళ్లు మండితే ఏం చేస్తారో విశాఖలో జరిగిన సంఘటనల్ని చూడొచ్చు

# ఎన్నికల సామగ్రి పంపిణీ పూర్తి

**ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ. మల్లికార్జున**





**విశాఖపట్నం, మే 12 మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా విశాఖపట్టణం పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వినియోగించనున్న పోలింగ్ మెటీరియల్ పంపిణీ పూర్తి అయ్యింది. ఆదివారం ఉదయం ఏడు గంటలకు మొదలైన ప్రక్రియ సాయంత్రంతో ముగిసిపోయింది. మొత్తం 207 రూట్లు ఉండగా వాటికి 152 మంది సెక్టోరల్ అధికారులను నియమించారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని మొత్తం 9,627 బ్యాలెట్ యూనిట్లను, 4,681 కంట్రోల్ యూనిట్లను, 5,040 వీవీప్యాట్లను నియమిత మిగతా 2లో



## విశాఖ ఈస్ట్‌లో

# నోట్ల వర్షం

**ప్రతీ ఇంటికి కనీసం 30వేల నుంచి 40వేలు -సంపన్న వర్గాలకూ చెల్లింపులు షురూ..**

(మల్లవరపు శ్రీనివాసరావు)
సూర్య ఉత్తరాంధ్ర ప్రధానప్రతినిధి



విశాఖ పేరు మరో పర్యాయం రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగి పోతోంది. దశాబ్దాల క్రితం విశాఖ తూర్పు నియోజకవర్గంలోని ఓ బ్రాందీ షాపు వేలం పాటలో రాష్ట్రంలోనే అత్యధిక రేటుకు పాట ఖరారు కావడంతో అప్పట్లోనే ఔరా అనిపించింది. మళ్ళీ ఇన్నాళ్ళకు విశాఖ తూర్పు నియోజకవర్గం మరో పర్యాయం వార్తల్లో కెక్కుతోంది. ఈ నియోజకవర్గం నుంచి సినీ స్టార్లు, రాష్ట్ర పార్టీ అగ్రనేతలెవ్వరూ పోటీ పడడం లేదు. అయినా ఇక్కడ ఓటుకు అత్యధికంగా ధర 6వేలు పలికింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు పోటీ పడి మరీ ఓట్ల కొనుగోలుకు తెర దీయడం తీవ్ర చర్చనీయాంశమైంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు, ఆపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను ఎలాగైనా ఓడించేందుకు అధికార పార్టీ పిఠాపురం, కుప్పం, మంగళగిరి మిగతా 2లో

# అంతా బ్రాంది(తి)యేనా..!

**మద్యం పంపిణీలో చేతులెత్తేసిన అభ్యర్థులు**

**సరుకు దొరక్క మందుబాబుల విల విల**

**రూ.200 క్వార్టర్ బాటిల్ బ్లాక్ లో రూ.400**

(మల్లవరపు శ్రీనివాసరావు)
సూర్య ఉత్తరాంధ్ర ప్రధానప్రతినిధి



అంతా భ్రాంతియేనా.. ఈ ఎన్నికలింతేనా.. ఆశా నిరాశేనా.. మిగిలింది చింతేనా.. అని రాగాలు తీస్తున్నారు మందు బాబులు. ఏ ఎన్నికలైనా సరే మందు బాబులకు పండుగే పండుగ. అయితే ఈ పర్యాయం ప్రచారం సమయంలో అభ్యర్థులు అంతోఇంతో సరుకును మందుబాబులకు అందించారు. అయితే ఎన్నికల ప్రచార పర్వం శనివారం సాయంత్రం నుంచి ముగియడంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా మందు షాపులు, బార్లు మూత పడ్డాయి. అయితే షాపులు మూసినా తమకు మందు కొరత ఉండదు, అభ్యర్థులు సరఫరా చేస్తారులే అని మందుబాబులుమిగతా 2లో

# సార్వత్రిక పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లిన సిబ్బంది

**-అనకాపల్లిలో పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి**



అనకాపల్లి, మే 12, సూర్య ప్రతినిధి: సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేసామని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి తెలిపారు. ఆదివారం కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించిన పోలింగ్ మెటీరియల్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ విధులకు హాజరవ్వడానికి సిద్ధమైన ఉద్యోగులు నుండి వారు తీసుకు వెళుతున్న మెటీరియల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం తో పాటు ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు 1529 పోలింగు కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. జిల్లాల మొత్తం ఓటర్లు, 12 లక్షల 89 వేల 371 మంది ఉన్నారు. వీరిలో 6,27,321 మంది పురుషులు, 6,62,022 మంది మహిళలు కాగా 28 మంది థర్డ్ మిగతా 2లో

# చెరగని సిరా వినియోగంపై వదంతులను నమ్మొద్దు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున**



**విశాఖపట్నం, మే 12 మేజర్‌న్యూస్:** చెరగని సిరా ద్వారా ఓటర్ల వేళ్లపై వారి ఇంటి వద్దే మార్కు చేస్తూ ఓటు హక్కును వినియోగించుకోకుండా చూడాలనే కుట్ర జరుగుతుందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. ఆ సిరాను ప్రభుత్వం మాత్రమే తయారు చేస్తుందని, భారత ఎన్నికల సంఘం వద్ద మాత్రమే అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. ప్రయివేటు వ్యక్తులు సేకరించడానికి గానీ, వినియోగించడానికి గానీ వీలులేదని అన్నారు. కేవలం మిగతా 2లో

# కూటమి నేతలకు ఓటర్ల షాక్

**-నేతల జేబుల్లోకి.. ఓటర్ల సొమ్ము!..-10రోజుల ముందే పన్నాగం**

**విశాఖపట్నం, మే 12 మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల వేళ విశాఖలో విచిత్రం చోటు చేసుకుంది. ఓటర్లకు అందజేయాలంటూ అభ్యర్థులు వార్డులు, క్లస్టర్లు, బూత్‌ల వారీ స్థానిక నేతలకు సొమ్ములిచ్చారు. అదే సమయంలో డబ్బు పంపిణీకి ఆటంకాలు రావడం, ఎన్నికల అధికారుల నిఘా అధికంగా ఉండడంతో ఈ నెల 11నుంచి రెండ్రోజుల పాటు డబ్బులు పంపిణీ చేస్తామని సదరు నేతలు చెబుతూ వచ్చారు. దీంతో ఓటర్లు శని, ఆదివారాల్లో తమకు డబ్బులందుతాయని భావించారు. శనివారం రానే వచ్చింది. ఓటర్లంతా తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు స్థానిక నేతల ఇళ్ల చుట్టూ తిరుగుతున్నారు. అయితే కేవలం తమకు అనుకూలంగా ఉన్నవారికే ఇచ్చేసి మిగతాది పట్టుకుపోయారని బాధిత ఓటర్లు వాపోతున్నారు. కొన్ని చోట్ల పోలీసులొచ్చి కార్యాలయాలకు సీల్ వేసి



మనకెందుకులే అనుకుంటూ ఊరికుండిపోతున్నారు.

**కూటమి నేతలకు షాక్**

డబ్బుల పంపిణీ విషయంలో కూటమి నేతలకు కొన్ని చోట్ల షాక్ తగులుతోంది. ఆయా నియోజకవర్గాల్లో ఒకరు పోటీ చేస్తారనుకుంటే మిత్రపక్షాలకు చెందిన ఇంకొకరు సీటు దక్కించుకున్న విషయం తెలిసిందే. తప్పదనుకుంటూ నేతలకు మిత్రపక్షాల నేతలు సహకరిస్తున్నా ఇప్పుడు ఓటర్లకు తాయిళాలు పంపిణీ చేసే విషయంలో మాత్రం సొంత జేబులు నింపుకొనేందుకే చూస్తున్నారు. ఓటర్లకోసం ఓ పార్టీ అభ్యర్థి తన మిత్ర పార్టీ నేతలకు డబ్బులిచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో అవి ఓటర్లకు చేరడం లేదు. అదేమంటే ఈ సారి మేం పోటీలో లేం. ఆ అభ్యర్థినే వెళ్లి అడగంటూ తెగేసి చెప్పేస్తున్నారు. ఇతర ప్రాంతం నుంచి/మిగతా 2లో







# విశాఖ ఈస్ట్‌లో నోట్ల వర్షం

(మొదటి పేజీ తరువాయి)

నియోజ కవర్గాల్లో వందల కోట్ల రూపాయలను వెదజల్లు తున్నట్టు వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇదే రీతిలో ఇక్కడ అధికార పార్టీ అభ్యర్థి ప్రముఖ బిల్డర్ ఎంవివి సత్యనారాయణ వందల కోట్ల రూపాయలను వెదజల్లుతున్నారు. శని వారం సాయంత్రంతో ప్రచార ఘట్టానికి తెరపడింది. ఇక ప్రలోభాల పర్వానికి తెర తీసిన అభ్యర్థులు శనివారం తెల్లవారు జాము నుంచే ఓటర్లపై కనీ వినీ ఎరుగని రీతిలో నోట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇంటింటికి వెళ్ళి ఓటర్ల వివరాలు తెలుసుకుని ఓటర్ స్లిప్‌లు పంపిణీని ఒక బ్యాచ్ చేస్తుంటే ఆ వెనకాలే మరో టీమ్ వచ్చి ఓటర్ స్లిప్‌లు చూసి నోట్లు పంపిణీ చేస్తున్నారు. తూర్పు నియోజకవర్గంలోని మత్స్యకార గ్రామాలైన జాలరిపేట, పెద జాలరి పేట, అప్పుఘర్, ఆరిలోవ కాలనీ, మద్దిలపాలెం తదితర ప్రాంతాల్లో టీడీపీ 3000 వంతున పంపిణీ చేయగా వైసీపీ అభ్యర్థి రికార్డు స్థాయిలో 6000వేల రూపాయల వరకూ పంపిణీ చేశారు. అయితే ఇరుపార్టీల వారు నోట్ల పంపిణీలో వ్యవహారంలో ఓటర్లు ఏ పార్టీకి చెందిన వారు అనేది పట్టించుకోక పోవడం గమనార్హం. ఓటరైతే చాలు ఓటరు స్లిప్పు, అయిదువందల నోట్లు పంపిణీ చేస్తూ పోవడం చిత్రం. గతంలో ఓటరు ఏ పార్టీ సానుభూతి పరుడో చూసి ఆ పార్టీ వారు మాత్రం ఎంతోకొంత సొమ్ము పంపిణీ చేసేవారు. ఈ దఫా ఎన్నికల్లో మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా ఓటర్లపై నోట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇక డ్వాక్రా గ్రూపుల మహిళలను ప్రసన్నం చేసుకునేందుకు వీలుగా వైసీపీ ఒక్కో గ్రూపు సభ్యులకు ఒక్కొక్కరికి మూడు వేలు, గ్రూపు అధ్యక్షురానికి పది వేల వంతున చెల్లింపులు జరిగాయని సమాచారం. ఇదిలా ఉండగా ఎన్నికల పుణ్యమా అని పేద, మధ్య తరగతి కుటుంబానికి సరాసరి 30 వేల నుంచి 40 వేల రూపాయల వరకూ ముడుతున్నట్టు లెక్కలు చెప్తున్నాయి. ఇదిలా ఉండగా గతానికి భిన్నంగా ఈ పర్యాయం ధనిక వర్గాల వారికీ అభ్యర్థులు చెల్లింపులు జరపడం, వారు కూడా మొహమాటం లేకుండా పిలిచి మరీ తీసుకోవడం కొసమెరుపు. కొన్ని ప్రాంతాల్లో నోట్ల పంపిణీ కార్యక్రమం ఆలస్యమవుతుండడంతో ఆయా ప్రాంతాల్లోని పార్టీ నేతలు ఆయా పార్టీ అభ్యర్థుల దృష్టికి విషయం తీసుకువెళ్ళి ఎందుకు ఇవ్వడం లేదంటూ నిలేస్తున్నట్టు తెలుస్తోంది. పలువురు తమకు ఇంకా సొమ్ము ముట్టలేదంటూ మధ్యవర్తులపై తీవ్ర స్థాయిలో వత్తిడి తీసుకువస్తున్నారు.

# విశాఖలో కరెన్సీ కట్టలు

విశాఖపట్నం, మే 12: విశాఖలో ఎక్కడపడితే అక్కడ నోట్ల కట్టలు ప్రత్యక్షమవుతున్నాయి. సాధారణ ఎన్నికల వేళ రోజూ ఎక్కడోచోట ఈ నగదు నిల్వల్ని పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. తాజాగా ఆదివారం ఉదయం ఓ కారులో నగదు తరలిస్తున్నారన్న ఫిర్యాదుపై 'సీ విజిల్' ఆదేశాలతో పోలీసులు బీచ్‌రోడ్డులో కాపు కాశారు. ఆర్కే బీచ్%-%పాండురంగాపురం ప్రాంతంలో ఎరుపురంగు హోండా సిటీ కారులో నల్లటి పెద్ద క్యారీ బ్యాగులో డబ్బులు తరలిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఆ వాహనాన్ని ఆపారు. ఆ కారును తనిఖీ చేయగా రూ.1కోటి, 54లక్షల, 28వేల నగదును గుర్తించారు. ఇదే సమయంలో పోలీసుల రాకను చూసిన కారులో ఉన్న ఓ వ్యక్తితో పాటు డ్రైవింగ్ సీటులో ఉన్న వ్యక్తి కూడా అక్కడి నుంచి పరారైపోయారు. దీంతో కేసు నమోదు చేసుకుని పోలీసులు సదరు నగదును స్వాధీనం చేసుకున్నారు. కారును పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే ఈ నగదు ఎవరిదన్నదీ తేలాల్సి ఉందని పోలీసులు తెలిపారు. కారు నంబర్ ప్లేట్‌పై రిజిస్ట్రేషన్ నంబర్ కూడా తేడా ఉన్నట్టు తెలిసింది. దీంతో నిందితులు పక్కా వ్యూహంతోనే నగదు తరలింపునకు సిద్ధమయ్యారని చెప్పొచ్చు.

# ఎన్నికల సామగ్రి పంపిణీ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు ఏయూలో ఏర్పాటు చేసిన ఏడు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా అందజేశారు. 207 రూట్లకు గాను సుమారు 707 వాహనాలను కేటాయించి వాటి ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని గట్టి బందోబస్తు మధ్య తరలించారు. పోలింగ్ ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు సుమారు 12 వేల మంది బస్సులు ద్వారా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున దగ్గరుండి పర్యవేక్షించారు. ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రతి నియోజకవర్గ కౌంటర్ దగ్గరకు వెళ్లి అక్కడ పరిస్థితిని గమనించారు. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన అన్ని రకాల సామగ్రిని అందిస్తున్నారా లేదా అనే అంశాలపై అక్కడి అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్, తూర్పు నియోజకవర్గ ఆర్వో కె. మయూర్ అశోక్, ఎంసీసీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ, ఏడీసీ కె. ఎస్. విశ్వనాథన్, ఆయా నియోజవర్గాల ఆర్వోలు, సెక్టోరల్ అధికారులు ఈ ప్రక్రియలో భాగస్వామ్యమయ్యారు.

# అంతా బ్రాంది(తి)యేనా.. !

(మొదటి పేజీ తరువాయి)

ఆశ పడ్డారు. వారి ఆశలను నిరాశ పరుస్తూ అభ్యర్థులు మందు సరఫరా విషయంలో చేతులెత్తేశారు. దీంతో మందు బాబులకు గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్టయింది. ప్రతిపక్ష అభ్యర్థులు అధికార పక్ష అభ్యర్థులు (సొమ్ములు పంపిణీ) దెబ్బకు కొంత వరకూ తారెత్తిన విషయం వాస్తవం. దీంతో ప్రత్యర్థులకు ధీటుగా ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నానా తంటాలు పడ్డారు. ఇక ఎన్నికల అవసరాలకు అవసరమైన మద్యం నిల్వల జోలికి వెళ్ళలేక పోయారు. అందునా రాష్ట్రంలో మద్యం షాపులు అన్నీ ప్రభుత్వ చేతుల్లో ఉండడం, ప్రతిపక్షాలపై ఉక్కుపాదం మోపడంతో ప్రతిపక్ష అభ్యర్థులు ఎవ్వరూ మద్యం నిల్వల జోలికి వెళ్ళడానికి సాహసించలేకపోయారు. ఇక అధికార పక్ష నేతలు సైతం ఓటకు ఇంతా అని నోట్ల పంపిణీకి ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప మద్యం పంపిణీపై దృష్టి పెట్టలేదు. అందుకు కారణం కూడా లేకపోలేదు. రాష్ట్రంలో మద్యం రేట్ల ధరలు చుక్కలంటడంతో కోట్ల రూపాయల చేతి చమురు వదిలించుకోవడం ఇష్టం లేక అధికార ప్రతిపక్ష నేతలెవ్వరూ దాదాపు దాని జోలికి వెళ్ళిన దాఖలాలు లేవు. ఎక్కడో ఒకరిద్దరు అభ్యర్థులు మినహా ఎవ్వరూ మద్యం పంపిణీ జోలికి వెళ్ళలేదని తెలుస్తోంది. దీంతో మందు బాబులకు మద్యం దొరకని పరిస్థితి. అయితే విషయం ముందుగానే గుర్తించిన కొందరు వ్యాపారులు స్వల్ప స్థాయిలో ముందుగానే షాపులు, బార్ల నుంచి సరుకును బ్లాక్ చేశారు. శనివారం సాయంత్రం నుంచి మద్యం షాపులు బార్లు మూత పడడంతో మద్యం కోసం మందు బాబులు అన్వేషణ మొదలు పెట్టారు. వీరి అవసరాన్ని ఆసరా చేసుకున్న వ్యాపారులు 200 రూపాయల క్వార్టర్ బాటిల్ నాలుగు వందల రూపాయల వంతున అమ్మకాలు జరిపారు. విధి లేని స్థితిలో కొనుగోలు చేస్తూ మందు బాబులు పెద్ద మొత్తంలో చేతి చమురు వదిలించుకుంటున్నారు. అయితే ఎలాగూ ఊహించని స్థాయిలో ఓటుకు డబ్బు చేతికందడంతో మందు బాబులు వెనకడుగు వేయకుండా కావాల్సిన సరుకును కొనుగోలు చేయడానికి పోటీ పడుతున్నారు. సోమవారం సాయంత్రం వరకూ ఎలాగూ షాపులు తెరుచుకోవు అప్పటి వరకూ కావాల్సిన సరుకును మందులు బాబులు జాగ్రత్త చేసుకుంటున్నారు. అభ్యర్థులు చేతికి ఎముక లేకుండా పంచుతున్న సొమ్ము దొడ్డి దారిన మందు కొనుగోలుకు ఖర్చు చేస్తుండడం గమనార్హం.

# కూటమి నేతలకు ఓటర్ల షాక్

(మొదటి పేజీ తరువాయి)

ఇతర పార్టీ నుంచి వచ్చే నేతల్ని నేరుగా డబ్బులడిగే సాహసం చేయలేక చాలాచోట్ల ఓటర్లు మిన్నకుండిపోతున్నారు. ఇంకొన్ని చోట్ల మీకు వలంటీర్లే సొమ్ములిస్తారని నేతలు ఓటర్ల నుంచి తప్పించుకుంటున్నారు. అయితే రాజకీయ దుమారం నేపథ్యంలో చాలా చోట్ల ఇప్పటికే వలంటీర్లు రాజనామా చేసేశారు. ఇంకొన్ని చోట్ల ఈసీకి భయపడి ఇంట్లోనే ఉండిపోతున్నారు. ఓటర్లు వచ్చి డబ్బులడిగితే తమ పరిస్థితే బాలేదని, ఇంకేం పంపిణీ అంటూ చెబుతుండడంతో ఆశ్చర్యపోతుండడం ఓటర్ల వంతవుతోంది.

ఓటర్ల సంఖ్య ఆధారంగా..

ఓటర్ల సంఖ్య ఆధారంగా కొన్ని చోట్ల డబ్బు పంపిణీ జరుగుతోంది. గత ఎన్నికల్లో అన్ని పార్టీల వద్దా డబ్బులు తీసుకుని తమకు నచ్చిన వాళ్లకే జనం ఓటేశారు. దీంతో తాము డబ్బు పంచినా ఓటేయలేదంటూ నిందించడం నేతల వంతయింది. దీంతో గతంలో అసలెన్ని ఓట్లున్నాయి. ఎన్ని పోలయ్యాయి. పోల్కెన వాటిలో తమ వారు ఎంతమంది ఉండొచ్చు. అందులో క్లాస్ ఎన్ని, మాస్ ఎన్ని అని లెక్కలు వేస్తూ ఈసారి డబ్బు పంపిణీకి సిద్ధమయ్యారు. దీంతో అందరికీ, అన్ని పార్టీల నుంచీ సొమ్ములొస్తాయి అనే పరిస్థితి ఈ సారి లేదు. ఇంకొన్ని చోట్ల డ్వాక్రా సంఘాల ఆధారంగా సొమ్ము పంపిణీ జరుగుతోంది. ఇంటింటికీ వెళ్తే ఇంట్లో ఉన్న ఓట్ల ఆధారంగా సొమ్ములివ్వాలి. అదే గ్రూపుల్లో ఉన్న సభ్యులకు మనిషి ఒక్కింటికీ ఇంత అంటూ గ్రూపు మొత్తానికి ఇంత అని ఇచ్చేస్తున్నారు. దీంతో కేవలం ఆ గ్రూపులో ఉన్న మహిళలకు డబ్బులందుతున్నాయి, తప్పితే ఇంట్లో ఉన్నవారందరికీ అందడం లేదు. అయితే ఎంతోకొంత అదే చాలనుకుంటూ మరికొన్ని చోట్ల ఓటర్లు మిన్నకుండిపోతున్నారు. ఇదీ ఈసారి విశాఖలో ఎన్నికల స్పెషల్.

# సార్వత్రిక పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లిన సిబ్బంది

(మొదటి పేజీ తరువాయి)

జండర్ ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బంది పి.వో.లు 1759 మంది ఎపిఓలు 1743 మంది ఓపిఓలు 7036 మంది సూక్ష్మపరిశీలకులు పాల్గొన్నారు. 3666 బ్యాలట్ యూనిట్లు, 3666 కమిషనింగ్ యూనిట్లు, 3968 వివిపాట్ లు, 25 టీమ్ లు, 101 బియూ, 127 సియూ, 139 వివిపాట్ లు రిజర్వు గా వుపయోగిస్తున్నరు. ఎసిసిలో 25 టీమ్ లు, 55 ఫ్లయింగ్ స్క్వాడ్ లు 6 వీడియో సర్వేలెన్స్, 54 స్టాటిక్ సర్వైలన్స్, 7వీడియో వీవింగ్ టీమ్ లు, 7 అకౌంటింగ్ టీమ్ లు, 7 అసిస్టెంట్ ఎక్స్ పెండీచర్ టీమ్ లు 157 సెక్టోరల్ అధికారులు 145 రూట్ అధికారులు పాల్గొంటు న్నారు. 1529 పోలింగ్ కేంద్రాలలో 340 సమస్యాత్మక కేంద్రాలు వుండగా 380 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించారు అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ చేస్తన్నట్లు చేస్తున్నారు పోలీసు సూపరింటెండెంట్ కె.వి. మురళీకృష్ణ ఆధ్వర్యంలో పోలింగ్ నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు ఏర్పడకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తును నిర్వహిస్తున్నారు.

# చెరగని సిరా వినియోగంపై వదంతులను నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే అధికారులు, సిబ్బంది వద్ద పోలింగ్ సమయంలో మాత్రమే అందుబాటులో ఉంటుందని, ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే ఓటర్లకు గుర్తు పెట్టడానికి మాత్రమే ఉపయోగిస్తారని పేర్కొన్నారు. ఎవరైనా ఇతర సిరాల ద్వారా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటర్లు అపోహలకు గురికాకుండా నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.

# నేడే పోలింగ్

ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్

ఉదయం 5.30కే మాక్ పోల్

1847 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

15,62,921 మంది ఓటర్లు

పిఓ, ఎపిఓ, ఓపిఓలు 13,661 మంది

11 మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

226 రూట్లు.....

385 బస్సులు వినియోగం

ప్రతీఒక్కరూ ఓటు వేయాలి : జిల్లా ఎన్నికల



**విజయనగరం బ్యూరో, మే 12, మేజర్‌న్యూస్:** జిల్లాలో సాధారణ ఎన్నికలకు సర్వం సిద్ధమయ్యింది. సోమవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు జరుగుతుంది. దీనికోసం ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి పోలింగ్ ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఆమె గత కొన్ని రోజులుగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల శిక్షణా కార్యక్రమాలకు సైతం హాజరై, పలు అంశాలపట్ల పోలింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. సున్నిత ప్రాంతాల్లో ఓటర్లలో స్థైరాన్ని నింపేందుకు అవగాహనా సదస్సులను నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, అన్నిచోట్లా కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించి, ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పోలింగ్ అనంతరం ఇవిఎంలను, పోలింగ్ సామగ్రిని తీసుకొనేందుకు విజయనగరంలోని జెఎన్టియు గురజాడ విశ్వవిద్యాలయం, లెండి ఇంజనీరింగ్ కళాశాలల్లో రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. పోలింగ్ అనంతరం ఆయా నియోజకవర్గాల ఇవిఎంలను ఇక్కడే స్ట్రాంగ్ రూముల్లో భద్రపరుస్తారు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు కూడా ఇక్కడే జరుగుతుంది. పోలింగ్ ముగిసిన తరువాత ఇవిఎంలు, పోలింగ్ సామగ్రిని తీసుకొని, సిబ్బంది అంతా సోమవారం సాయంత్రం రిసెప్షన్ సెంటర్లకు చేరుకుంటారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రిసెప్షన్ సెంటర్ వద్ద భారీ ఏర్పాట్లు చేశారు. జిల్లాలో ప్రశాంతంగా ఓటింగ్ ప్రక్రియను పూర్తిచేసేందుకు అవసరమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, ఎస్‌పి దీపిక శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

15,62,921 మంది ఓటర్లు

జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 77 మంది, విజయనగరం పార్లమెంటు స్థానంలో 15 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. మొత్తం 15,62,921 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 7,70,805 మంది పురుషులు, 7,92,038 మంది మహిళలు, 78 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 1173 ప్రదేశాల్లో మొత్తం 1847 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓటర్లలో చైతన్యం నింపి, శతశాతం ఓటింగ్ నమోదు చేసేందుకు, స్వీప్ కార్యక్రమం క్రింద వివిధ వర్గాలకు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు.

11 మోడల్ పోలింగ్ కేంద్రాలు

ఓటర్లలో స్ఫూర్తి నింపేందుకు జిల్లాలో 11 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, అదనపు హంగులు కల్పించారు. పూసపాటిరేగ మండలం కొత్తకొప్పెర్ల, విజయనగరం పట్టణంలోని పేర్లవారి వీధి పోలింగ్ కేంద్రాలను యువత కోసం, రాజాంలోని మాధవ బజార్, బొబ్బిలి మహారాణి పేట, చీపురుపల్లిలోని మెట్టపల్లి, గంట్యాడ మండలం కరకవలస, డెంకాడ మండలం పెదతాడివాడ, విజయనగరంలోని వైఎస్‌ఆర్‌నగర్, కొత్తవలస మండలం చింతలపాలెం పోలింగ్ కేంద్రాలను మహిళల కోసం, నెల్లిమర్ల మండలం పూతికపేట, విజయనగరం కొత్త అగ్రహారంలోని బెస్ట్ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రాన్ని విభిన్న ప్రతిభావంతుల కోసం మోడల్ పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దారు. జిల్లా కేంద్రంలోని మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని యూనిక్ కేంద్రంగా రూపొందించారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు

ఎన్నికల కమిషన్ నిర్దేశించిన విధంగా జిల్లాలోని 1847 పోలింగ్ కేంద్రాల్లోనూ ఆరు మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ లైటింగ్, ర్యాంపులు, ఫర్నీచర్, టెంట్లు, నేమ్ బోర్డులు ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాలను కూడా ప్రతీ పోలింగ్ కేంద్రం వద్దా ఏర్పాటు చేస్తున్నారు. విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల కోసం 716 వీల్‌చైర్లను ఏర్పాటు చేశారు. వారిని పోలింగ్ కేంద్రంలోకి తీసుకువెళ్లేందుకు ఎన్‌సిసి వలంటీర్లను నియమించారు. అంధుల కోసం ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద బ్రెయిలీ బ్యాలెట్ నమూనాలను అందుబాటులో ఉంచుతున్నారు. బదిరుల కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ

జిల్లాలోని 15,62,921 మంది ఓటర్లకు సరిపడా ఓటర్ స్లిప్పులను ప్రచురించారు. బిఎల్‌ఓల ద్వారా ఇప్పటికే దాదాపు 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేశారు. మిగిలిన వారికి సహకారం అందించేందుకు ప్రతీ పోలింగ్ కేంద్రం వద్దా ఓటరు సహాయ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ బిఎల్‌ఓలు ఉండి అవసరమైన వారికి ఓటర్ స్లిప్పులను అందజేస్తారు. అంధులకోసం సుమారు 4865 బ్రెయిలీ ఓటర్ స్లిప్పులను సైతం అందజేశారు. విభిన్న ప్రతిభాంతులకు సహాయకారిగా ఉండేందుకు సుమారు 35వేల ఓటర్ గైడ్లను పంపిణీ చేశారు.

ఉదయం 5.30కే మాక్ పోల్

ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఉదయం 5.30కే రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో తప్పనిసరిగా మాక్ పోల్ నిర్వహిస్తారు. ఏజెంట్లు సమయానికి రానిపక్షంలో, ఎట్టి పరిస్థితిలోనూ 5.45 గంటలకల్లా మాక్ పోల్ పూర్తి చేయనున్నారు.

2290 మంది పిఓలు

జిల్లాలోని 1847 పోలింగ్ కేంద్రాలకు రిజర్వు సిబ్బందితో కలిపి 2290 మంది ప్రిసైడింగ్ అధికారులను, మరో 2306 మంది ఎపిఓలను, 9065 మంది అదనపు పోలింగ్ అధికారులను మొత్తం 13,661 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఒక పిఓతోపాటు ఐదుగురు సిబ్బంది ఉండే విధంగా ఏర్పాటు చేశారు. ఇంకా 225 మంది సెక్టార్ అధికారులు, 445 మంది మైక్రో అబ్జర్వర్లు, 1847 మంది బిఎల్‌ఓలు, రిసెప్షన్ సెంటర్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో సుమారు 728 మంది సిబ్బంది, 362 మంది వీడియో గ్రాఫర్లు ఎన్నికల విధులను నిర్వహిస్తున్నారు. వీరు కాకుండా డ్రైవర్లు, ఆర్‌టిసి సిబ్బంది, హమాలీలు వందలమంది ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్నారు.

226 రూట్‌లు

ఎన్నికల ప్రక్రియ కోసం సిబ్బందిని, సామగ్రిని తరలించడానికి జిల్లా వ్యాప్తంగా 226 రూట్లను ఏర్పాటు చేశారు. ఈ రూట్లలో 120 ఆర్‌టిసి బస్సులు, 265 మినీ బస్సులను వినియోగిస్తున్నారు. ఇవి కాకుండా ఎన్నికల అధికారులకు కార్లు, వ్యాన్‌లు తదితర ఇతర వాహనాలను సమకూర్చారు. మొత్తం 225 మంది సెక్టార్ అధికారులు ఈ రూట్లను పర్యవేక్షించనున్నారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా

జిల్లాలోని 362 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించారు. ఇక్కడ ప్రత్యేక నిఘా, భద్రతా ఏర్పాట్లను చేశారు. ఈ ప్రాంతాలతో పాటుగా మొత్తం 1136 పోలింగ్ కేంద్రాల్లో 2272 వెబ్ కెమేరాలను వినియోగిస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు మైక్రో అబ్జర్వర్లను సైతం నియమించారు. ఎన్నికల ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేస్తున్నారు.

రిసెప్షన్ సెంటర్లు

పోలింగ్ అనంతరం ఇవిఎంలు, ఎన్నికల సామగ్రిని తిరిగి తీసుకొనేందుకు జిల్లా కేంద్రం విజయనగరంలో రెండు చోట్ల రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో విజయనగరం, బొబ్బిలి నియోజకవర్గాలకు, డెంకాడ మండలం లెండి కళాశాలలో నెల్లిమర్ల, చీపురుపల్లి, రాజాం, ఎస్.కోట, గజపతినగరం నియోజకవర్గాలకు రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఇక్కడే ఇవిఎం స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేశారు. ప్రతీ ఒక్కరూ ఓటు వేయాలి జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

ధృడమైన ప్రజాస్వామ్యం కోసం ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలో వినియోగించుకొని తమవంతు నైతిక బాధ్యతను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి విజ్ఞప్తి చేశారు. మొదటిసారిగా ఓటుహక్కును వినియోగించుకుంటున్న యువత అంతా తప్పనిసరిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో సోమవారం జరగనున్న ఎన్నికల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికలను సజావుగా నిర్వహించడం కోసం కేంద్ర, రాష్ట్ర భద్రతా దళాలను, ఎన్నికల సూక్ష్మ పరిశీలకులను, వీడియో గ్రాఫర్లను నియమించి, ఈ ప్రక్రియను సాఫీగా పూర్తి చేసేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు.

# కింగ్స్ కార్నర్‌స్టోన్ ఇంటర్నేషనల్ కాలేజీ తో ఆర్ఎంఐటి వర్సిటీ భాగస్వామ్యం

విశాఖపట్నం: కింగ్స్ కార్నర్‌స్టోన్ ఇంటర్నేషనల్ కాలేజీ తో ఆర్ఎంఐటి వర్సిటీ భాగస్వామ్యం చేసుకుంది. ఈ సందర్భంగా ఆ విద్యా సంస్థల ప్రతినిధులుప్రొఫెసర్ అభిజిత్ మణి, నికోల్ ఆర్విన్, ప్రొఫెసర్ రాజారామన్ ఏరి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉన్నత విద్యా ప్రయాణం కోసం భారతదేశం నుండి ఆస్ట్రేలియాకు సజావుగా మారడానికి వీలు కల్పిస్తున్నాయన్నారు. రెండు సంస్థలు ఢిల్లీలోని ఆస్ట్రేలియన్ హైకమిషన్‌లో 2016లో ఆస్ట్రేలియన్ బదిలీ కార్యక్రమాన్ని సహకరించడానికి అందించడానికి ఒక ఒప్పందంపై సంతకం చేశాయన్నారు.

ఇది విద్యార్థులకు అసమానమైన విద్యావకాశాలను అందించే లక్ష్యంతో డైనమిక్ పాత్‌వే ప్రోగ్రామ్‌గా అభివృద్ధి చెందిందన్నారు. ప్రతినిధి బృందం మెల్బోర్న్ క్యాంపస్‌లో అందుబాటులో ఉన్న



ఉద్యోగ అవకాశాలు సహాయ సేవలపై విలువైన అంతర్దృష్టులను అందించింది. విద్యాపరంగా వృత్తిపరంగా విద్యార్థుల విజయాన్ని పెంపొందించడంలో ఆర్ఎంఐటి యొక్క నిబద్ధతను తెలియజేశారు.

# ఎపిక్ న్యూ స్విఫ్ట్ ను ప్రారంభించిన మారుతి సుజుకీ

విశాఖపట్నం: హ్యాచ్ బాక్ విభాగాన్ని పునర్నిర్వచిస్తూ, మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ (ఎంఎస్ఐఎల్), భారతదేశపు అతి పెద్ద కారు తయారీదారు, ఎపిక్ న్యూ స్విఫ్ట్ నుఆవిష్కరించింది. ఉత్సాహవంతమైన యువత కోసం రూపొందించబడిన ఎపిక్ న్యూ స్విఫ్ట్ కొత్త ప్రమాణాలను సృష్టించి, తమ పూర్వీకుల వలే తమ గౌరవప్రదమైన వారసత్వంపై సిద్ధమైంది. ఈ గొప్ప సందర్భంగా, . హిసాషి టకేయుచి, మేనేజింగ్ డైరెక్టర్ %ఎ% సీఈఓ, మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ ఇలా అన్నారు, "2005లో ఇది ప్రారంభమైన నాటి నుండి, స్విఫ్ట్ బ్రాండ్ ఇండియన్ ఆటోమోటివ్ దృశ్యంలో శ్రేష్ఠతకు చిహ్నంగా నిలిచింది. ఇది ప్రీమియం హ్యాచ్ బాక్ విభాగంలో మార్పుకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. లక్షలాది కస్టమర్స్ హృదయాలను దోచుకుందన్నారు.

స్విఫ్ట్ ప్రేమికులు డ్రైవింగ్ ఔత్సాహికుల యొక్క ఆనందాన్ని ఒకే విధంగా పునర్నిర్వచించడం ద్వారా దాని శక్తివంతమైన వారసత్వంపై ఎపిక్ న్యూ స్విఫ్ట్ రూపొందడం కోసం మేము కలలు కంటున్నామన్నారు. సరికొత్త జడ్ సీరీస్ ఇంజన్ భవిష్యత్తుకు చెందిన పవర్ ట్రైన్. ఇది పెర్ఫార్మెన్స్ సుస్థిరతల యొక్క కొత్త కోణాన్ని తెచ్చిందన్నారు.

# నర్సీపట్నం నియోజకవర్గంలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

## రిటర్నింగ్ అధికారి హెచ్ వి జయరాం



నర్సీపట్నం, మే 12, మేజర్ న్యూస్ : నర్సీపట్నం నియోజకవర్గంలో ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని నర్సీపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెచ్ వి జయరాం తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం నుండే ఎన్నికల సిబ్బందిని బస్సులలో తరలించే ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

నర్సీపట్నం నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో 262 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 2500 మంది పోలింగ్ సిబ్బంది పోలింగ్ నిర్వహించడానికి ప్రత్యేక శిక్షణతో సిద్ధంగా ఉన్నారన్నారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ చేశామని, ఆహారం విషయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక మెనూ ఏర్పాట్లు చేసామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాన్ని 24 సెక్టార్లుగా విభజించి పగడ్బందీ ఏర్పాట్లు చేసామన్నారు.

# నిన్న కాసుల హారం... నేడు గోడ గడియారం

## పశ్చిమంలో ఓటింగ్ వేళ గణబాబు బరి తెగింపు

## పచ్చ దళం తాయిలాలు అడ్డుకోని అధికారులు

(సూర్య ప్రత్యేక ప్రతినిధి )

ఓటింగ్ కు కొన్ని గంటల ముందు ఓటమి భయం వెన్నాడిందో ఏమో పశ్చిమ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి గణబాబు ప్రలోభాలకు తెర తీశారు. కొద్ది రోజుల క్రితం నల్ల పూసల కాసుల హారం ఆర్పీలకు పంపిణీ చేసిన పశ్చిమ పచ్చ దళం నేడు మరో అడుగు ముందుకేసి గోడ గడియారాలు ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. ఎంతగా బరి తెగించారంటే ఆ గడియారాలపై పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి గణబాబు, టీడీపీ అధినేత చంద్రబాబు ఫోటోలను ముంద్రించి మరీ ఇస్తున్నారు. ఎన్నికల కమిషన్ , స్థానిక అధికార గణం కళ్ళు మూసుకోవడంతో ఈ తాయిలాల పంపిణీ ఆపడం లేదు. విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పేరిట భారీగా పంపకాలు జరుగుతున్నాయి.

ఓటు వెయ్యి రూపాయల నుంచి 1500 రూపాయలు వరకు పంపిణీ ఇంత బహిరంగంగా గణబాబు అండ్ కో బరితెగించిన మెగా అధికారులకు కనిపించకపోవడం గమనార్హం. ఓటర్లకు గణబాబు ఫొటోతో ఉన్న గడియారాల్ని ఎమ్మెల్యే అభ్యర్థి అభిమానులు పంపిణీ చేపట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

విధానాలు, నినాదాలతో తలపడాల్సిన బ్యాలెట్ యుద్ధంలో తాయిలాలు, డబ్బు సంచులతో

విశాఖ వెస్ట్ సిట్టింగ్ ఎమ్మెల్యే గణబాబు వికృత రాజకీయ క్రీడ కు దిగారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు వెలగబెట్టింది ఏమీ లేనప్పటికీ ఇలాంటి అడ్డదారులు తొక్కి ఎలా గెలవాలో మాత్రం నేర్చుకొన్నాడు తాను చేస్తే సంసారం... పక్కవాడు చేస్తే..... అనే సామెతలా గణబాబు మాత్రం ఓటర్లకు డబ్బు, బహుమానాలు ఇవ్వవచ్చు కానీ ప్రత్యర్థి ఇస్తే మాత్రం తట్టుకోలేక పోతున్నాడు. పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న వైసిపి అభ్యర్థి అనుచరులు డ్వాక్రా మహిళలకు నగదు ఇవ్వాలని ప్రయత్నిస్తుంటే



ఎక్కడికక్కడ అడ్డుకుంటూ రాక్షసానందం పొందుతున్నారు. డ్వాక్రా మహిళలకు నగదును అందకుండా ఇన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటమి భయంతోనే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గణబాబు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని స్థానికులు అంటున్నారు.

## నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం....






మద్రిపాలెం, మేజర్ న్యూస్: ఆర్టస్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు నర్సస్ డే సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. తరువాత కాలేజీ ప్రాంగణం లో ఫ్లోరెన్స్ నైటింగేల్ ను స్మరిస్తూ ప్రిన్సిపాల్ తకేసి స్వాతీ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేశారు. కాలేజీ విద్యార్థులచే ప్రత్యేక గీతాలు ,సంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. విద్యార్దులకు పోటీ పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గ్రెసి నంద్ తో పాటు కాలేజీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. విజయ సునీత

పాడేరు, మే 12, మేజర్ న్యూస్:జిల్లాలో గల 28 అరకు, 29 పాడేరు, 53 రంపచోడవరం నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల సామాగ్రి ఆయా రిటర్నింగ్ అధికారుల ద్వారా పంపిణీ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలక్టర్ ఎం. విజయ సునీత పేర్కొన్నారు. ఆదివారము ఉదయం 4.00 గంటలకు పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న స్ట్రాంగ్ రూముకు చేరుకున్న జిల్లా ఎన్నికల అధికారి కలక్టర్, సాధారణ పరిశీలకులు వివేకానందన్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి ఇవిఎంలను, ఇతర సామాగ్రిని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జేసి భావన విశిష్ట్ ద్వారా పంపిణీకి ఏర్పాటు చేశారు. అదేవిధంగా అరకు చేరుకున్న జిల్లా ఎన్నికల అధికారి, సాధారణ పరిశీలకులు అక్కడ స్ట్రాంగ్ రూములో ఎన్నికల సామాగ్రిని అరకు రిటర్నింగ్ అధికారి, ఐటిడిఎ పిఒ వి. అభిషేఖ్ ద్వారా పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు, కలక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. సోమవారం ఉదయం సంబంధిత పోలింగ్ కేంద్రాలలో తప్పనిసరిగా మాక్ పోలింగ్ నిర్వహించాలని ఓటింగ్ సమయంలో ఒత్తిడికి గురి కాకుండా, నిర్లక్ష్యం ప్రదర్శించకుండా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మూడు నియోజకవర్గాల పరిధిలో 7,71,193 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, అందుకు 1021 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 16 మంది, అరకు నియోజకవర్గంలో 17 మంది, రంపచోడవరం నియోజకవర్గంలో 12 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారి ఎస్. ప్రశాంత్ కుమార్, ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే, చింతూరు ఐటిడిఎ పిఒ చైతన్య, ఎఎస్పి జగదీష్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇవిఎంల గోడౌన్ తెరచి ఎన్నికల సామగ్రి పంపిణీకి సిద్ధం చేశారు.





## ఆరోగ్య సిబ్బంది పై చిన్న చూపు తగదు



పాడేరు:మే 12:మేజర్ న్యూస్:ఎన్నికల సందర్భంలో పోలింగ్ బూత్ వద్ద మెడికల్ క్యాంప్ నిర్వహించే ఆరోగ్య సిబ్బంది పై అధికారులు చిన్నచూపు చూడటం తగదని, వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శెట్టి.నాగరాజు అధికారులను విజ్ఞప్తి చేశారు.ఎన్నికల సమయంలో ఉదయం 6 గంటల నుండి ఓటింగ్ ముగిసే వరకు మెడికల్ క్యాంప్ నిర్వహించే సిబ్బందికి కనీస సౌక్యాలు కూడా కలిపించడంలో అధికార్లు వివక్షత చూపుతున్నారని, 2019 లో జరిగిన ఎన్నికల్లో వైద్య ఆరోగ్య సిబ్బందికి చేదు అనుభవం ఎదురైెందనీ, తాగు నీరు, బోజనాలు ఇవ్వడం లో పూర్తిగా విఫలం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు, మధ్యలో క్యాంప్ వదలేసి బయటకు వెళ్లి భోజనం చేయలేని పరిస్థితుల్లో ఆ రోజు అంత ఆకలితో పస్తులుండాల్సిన పరిస్థితి ఎదురైెందని గుర్తు చేశారు. అందరిలాగనే మేముకూడ ఉద్యోగం చేసి పస్తులు ఉండాల్సి వస్తుందనీ ఆవేదన వ్యక్తంచేశారు. వైద్య ఆరోగ్య శాఖ లొ అనేక మంది బీపీ,షుగర్ పేషంట్స్ వుండటం వలన ఆరోగ్య ప్రమాదాలు ఏర్పడుతున్నాయని, కావున అధికారులు గుర్తించి ఆరోగ్య సిబ్బంది పై కనికారం చూపించాలని, కనీస ఏర్పాట్లు కల్పించాలని సిబ్బంది తరపున కోరుకుంటున్నామని అన్నారు.

# ఎన్నికలు ప్రశాంత నిర్వహణకు సహకరించండి

### రిటర్నింగ్ అధికారి, జేసి భావన వశిస్ట్

పాడేరు మే 12 ,మేజర్ న్యూస్ :పాడేరు నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహణకు ఎన్నికల అధికార్లు, సిబ్బంది సహకరించాలని ఆ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జేసి భావన వశిస్ట్ కోరారు. ఆదివారము పాడేరు నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నియోజకవర్గంలో 2,48,387 మంది ఓటర్లకు 304 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని సుమారు 2300 మంది సిబ్బందిని ఎన్నికల విధులు నిర్వహణకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి సకాలంలో సంబందిత పోలింగ్ కేంద్రాలకు తరలించే విధంగా అవసరమైన వాహనాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలక్టర్ ధాత్రి రెడ్డి, తహసిల్దార్ కళ్యాన్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



## అందరి సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ ఓపెన్



పాడేరు, మే 12,మేజర్ న్యూస్:అల్లూరి సీతారామరాజు జిల్లా ఎన్నికల పరిశీలకులు వివేకానందన్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎం. విజయ సునీత, పాడేరు రిటర్నింగ్ అధికారి జెసి భావన వశిష్ఠ్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తెరచి పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి పాడేరు సబ్- కలెక్టర్ ధాత్రి రెడ్డి, ఇతర అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు.

### - జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

### అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ బందోబస్తుకు కేటాయించిన సిబ్బందికి దిశా నిర్దేశం.

అనకాపల్లి, మే 12, మేజర్ న్యూస్: జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది సమిష్టిగా శ్రమించి పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా అప్రమత్తతతో పని చేయాలని, నిష్పక్షపాతంగా ఎలాంటి అలసత్వం లేకుండా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ పిలుపునిచ్చారు. అనకాపల్లి నియోజకవర్గంలో పోలింగ్ విధులకు వెళ్తున్న సెక్టార్ పోలీసు అధికారులు/ రూట్ ఆఫీసర్లు, సిబ్బందితో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సోమవారం జరిగే పోలింగ్ రోజు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో దిశానిర్ధేశం చేశారు. పోలింగ్ లొకేషన్ బందోబస్తు సిబ్బంది నుండీ మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్సు, క్యూఆర్టీ, స్పెషల్ స్ట్రైకింగ్ బృందాల వరకు అందరూ సమన్వయంతో శ్రమించాలన్నారు. ఏదైనా సమస్య ఉత్పన్నమయ్యే అవకాశముంటే వెంటనే ఉన్నతాధికారుల, ఎన్నికల అధికారుల దృష్టికి తీసికెళ్లి ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారమయ్యేలా కృషి చేయాలన్నారు. ఓటర్లతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. క్యూలైన్ నిర్వహణ చేపట్టాలన్నారు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేనిదే బందోబస్తు సిబ్బంది పోలింగు స్టేషన్లలోకి ప్రవేశించరాదన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలు గుంపులుగా గుమిగూడకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ముగిశాక ఓటింగు యంత్రాలు స్ట్రాంగు రూంలకు చేరే వరకు పటిష్ట భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి ఐఏఎస్., అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్ రాజ్ ఐఏఎస్., అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ ఎస్.అప్పలరాజు, ట్రైనీ ఐపీఎస్ అధికారులు, కేంద్ర పోలీస్ దళాలు, ఇతర జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## నూకాంబిక దేవస్థానానికి పోటెత్తిన భక్తులు.



అనకాపల్లి, మే 12, మేజర్ న్యూస్: అనకాపల్లిలోని గవరపాలెంలో వెలిసిన ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అధిక సంఖ్యలు భక్తులు అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎన్నికల సందర్భంగా బయట ప్రాంతాల్లో నుంచి సొంత గ్రామాలకు వచ్చిన ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్ లో భక్తులకు త్రాగునీరు , ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అనకాపల్లిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన విశాఖ రేంజ్ డీఐజీ విశాల్ గున్ని ఐపిఎస్.

అనకాపల్లి, మే 12, మేజర్ న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అనకాపల్లి జిల్లాలో పోలీస్ శాఖ అన్ని విధాలుగా సన్నద్ధంగా ఉన్నదని, ఈవీఎం రవాణా కొరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గాలలోని అనకాపల్లి పట్టణంలోని జీవీఎంసీ మెయిన్ స్కూల్లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని, అనకాపల్లి మండలంలోని రేబాక పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. అక్కడ తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లను, పోలింగ్ బూత్ లో వెబ్ కాస్టింగ్ ఎలా జరుగుతుంది, లైటింగ్ ఎలా ఉన్నది, క్యూ లైన్ లు ఎలా ఏర్పాటు చేస్తున్నారు అనే విషయాలు పరిశీలించి స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశామన్నారు. ఈవీఎంలు రవాణా చేసే సమయంలో గాని, పోలింగ్ సిబ్బంది మీద గాని, పోలింగ్ సమయంలో గానీ ఎవరైనా గొడవలు చేస్తే వారి మీద తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని డీఐజీ హెచ్చరించారు. జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉండటం వలన ఐదుగురుకు మించి ఎవరు గుంపులుగా తిరగరాదన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఓటర్లు మినహా ఇంకెవరూ ఉండకుండా చూడాలని, 200 మీటర్ల దూరంలోనే ఓటర్ల వాహనాలు నిలిపివేయాలని, ఓటు హక్కు వినియోగించుకునే వారు మాత్రమే ఉండాలన్నారు.ఇతరులను, వాహనాలను అనుమతించబడవన్నారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థి వాహనాలను మాత్రమే అనుమతించ బడతాయన్నారు. అవి కూడా ఆర్వో అనుమతి పొందిన మూడు వాహనాలు





మాత్రమే అనుమతిస్తారని, వాహనాలలో ఐదుగురుకు మించి ఉండరాదన్నారు. ఓటింగ్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించేందుకు అభ్యర్థిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయన్నారు. ఇప్పటికే రూట్ మొబైల్, క్యూఆర్టి టీమ్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లను ఏర్పాటు చేశామని వీరి సమన్వయంతో పనిచేస్తూ అన్ని ప్రాంతాలను కవర్ చేసేలాగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మద్యం, నగదు, ఇతర ఆకర్షకాలను పంపిణీ చేస్తుంటే సీ - విజిల్ యాప్ ద్వారా గాని లేదా నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్ కు గాని తెలియచేయడం వలన వెంటనే చర్య తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐజీ వెంట జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ అప్పలరాజు, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శంకర్రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీషిరిడిసాయి ఆలయంలో ఘనంగా సుదర్శనహెూమంలు

**- ప్రముఖ యజ్ఞ యాగకర్త ఎస్ వి ఎల్ ఎన్ శర్మ యాజి పర్యవేక్షణలో కార్యక్రమం**

**- పాల్గొన్న పలుప్రాంతాలకు చెందిన భక్తులు**



**గరుగుబిల్లి, మే 12, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం సుదర్శన హెూమములు కార్యక్రమము ను ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని సుదర్శన హెూమములు జరిపించుకున్నారు. ఈమేరకు ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుదర్శన హెూమములు కార్యక్ర మంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగకర్త అసంఖ్యా క దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో రుత్వికులు సత్తె నరసింహాచార్యులు సుదర్శన హెూమంలు కార్యక్రమమును నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు హెూమము కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**- ఎన్నికల సామాగ్రి తరలింపు ప్రక్రియ పూర్తి - జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్**



**పార్వతీపురం, మే 12, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లోటుపాట్లు తలెత్తకుండా పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. నిర్దేశిత సమయంలోగా ఆదివారం ఉదయం నుండి ఎన్నికల అధికారులు సిబ్బంది సూచించిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలకు చేరుకొని కేటాయింపబడ్డ పోలింగ్ బూతులకు సామాగ్రితో సహా వెళ్లినట్లు తెలిపారు. అధికారులు సిబ్బంది నియామక పత్రాలతో పాటు సామగ్రి తీసుకొని కేటాయించిన సెక్టార్ రూట్ వాహనాల్లో కేంద్రాలకు చేరుకున్నట్లు అన్నారు. పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో 33 సెక్టర్లు, పాలకొండ 35 సెక్టర్లు, కురుపాం 44 సెక్టార్లు, సాలూరు 32 సెక్టార్లలో కేటాయించబడినట్లు సాలూరు మినహా మిగిలిన మూడు నియోజకవర్గాల పరిధిలో ఆయా కేంద్రాల్లోని జూనియర్ కళాశాలలో సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయగా సాలూరు నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉంచడం అయిందని అన్నారు. కార్యక్రమాన్ని ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు శుభం బన్సల్, వి వెంకటరమణ, కే హేమలత, శ్రీ విష్ణు చరణ్ దగ్గరుండి సజావుగా కార్యక్రమం జరిగేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే పార్లమెంట్ పరిధిలోని రిటర్నింగ్ సహాయ రిటర్నింగ్ అధికారిగా ఉన్న జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక బాధ్యతలు పడినట్లు అన్నారు. వీరంతా కేటాయించబడిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని సోమవారం ఉదయం ఆయా పార్టీల ఏజెంట్ల సమక్షంలో నమోనా ఓటింగ్ నిర్వహించి తదనంతరం ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభిస్తారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 783440 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని ఉన్నారని స్పష్టం చేశారు.

# తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా**

**పార్వతీపురం, మే 12, మేజర్‌న్యూస్:** చెరగని సిరా ఇతరులకు అందుబాటులో ఉంటుందన్నది అసత్య ప్రచారమని దాన్ని ప్రజలు నమ్మవలసిన పనిలేదని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని ఆ ప్రకటనలో తెలిపారు. జరగని సిరాను ప్రభుత్వం మాత్రమే తయారు చేస్తుందని అదే ఎన్నికల సంఘం వద్ద మాత్రమే అందుబాటులో ఉంటుందని అన్నారు. ఎవరు ఇతర శిరాల ద్వారా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ప్రకటనలో హెచ్చరించారు.

# పిల్లలు పుస్తక పఠనం చేయాలి

**వేసవిలో విజ్ఞానం కోసం గ్రంథాలయానికి రావాలి**



**తెర్లాం, మే 12, మేజర్‌న్యూస్:** విజ్ఞానం కోసం గ్రంథాలయానికి పిల్లలు వచ్చి పుస్తక పఠనం చేయాలని తద్వారా మానసిక ఉల్లాసం కలుగు తుంది అని గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి అన్నారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో చదవడం మా కిష్టం అన్న కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వేసవి తాపం నుంచి ఉపశమనం కోసం గ్రంథాలయానికి వచ్చి పిల్లలు బాల మిత్ర కథలు హాస్య కథలు పొడుపు కథలు వంటి పుస్తకాల ద్వారా తగిన జ్ఞానం సంపాదించు కోవచ్చు నని ఆయన అన్నారు. అందుకు ఎవరైనా గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయనతో పాటు విద్యార్థులు యువత పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# రిసెప్షన్, లెక్కింపు కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన సాధారణ పరిశీలకులు



**పార్వతీపురం, మే 12, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సామాగ్రి స్వీకరణ, లెక్కింపు కేంద్రం వద్ద ఏర్పాట్లను ఎన్నికల పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్ద జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఉద్యాన కళాశాలలో ఎన్నికల సామాగ్రి స్వీకరణ రిసెప్షన్ కేంద్రానికి సంబంధించి ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. జిల్లా లోని పార్వతీపురం, సాలూరు, పాలకొండ, కురుపాం నాలుగు నియోజక వర్గాలకు వేరువేరుగా కేటాయించిన శిబిరాలలోని కౌంటర్లు వద్ద టేబుళ్ళు, కుర్చీల ఏర్పాటును, పోలింగ్ అనంతరం పి ఓ లు, ఏ పి ఓ ల స్క్రూటినీ, స్వీకరణకు కల్పించిన వసతులు, తదితర అంశాల ఏర్పాట్లపై కలెక్టర్ వివరించారు. అలాగే లెక్కింపు కేంద్రాల వద్ద బారికేట్లు, గోడలకు మెస్ ఏర్పాటును నిశితంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్ సిబ్బందికి ఆహారం అందించేందు ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్టు శిబిరాన్ని సందర్శించి పలు సూచనలను చేసారు. పోలింగ్ కేంద్రాల సామాగ్రి స్వీకరణ సజావుగా, ప్రశాంతంగా జరిగేలా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గాలి, వెలుతురు, తాగునీటి వసతి కల్పించాలన్నారు. టాయిలెట్స్ నిర్మాణాలను పరిశీలించారు. ఈ వి ఎమ్ ల భద్రత, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు పనితీరును వెబ్ కాస్టింగ్ ద్వారా నిరంతర నిఘా, పర్యవేక్షణ కోసం వసతి కల్పనను చూసారు. స్ట్రాంగ్ రూమ్ వద్దకు సులువుగా చేరుకొని రాక పోకలకు అంతరాయం కలగకుండా కళాశాల ముందు భాగంలో అనువైన బస్ ల పార్కింగ్ స్థలాన్ని సిద్ధం చేసి అదే స్థలంలో బస్ లను నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు. బస్సులు నడిపేందుకు ఎక్కడా ఇబ్బంది లేకుండా రిసెప్షన్ కేంద్రానికి వచ్చేందుకు, వెళ్లేందుకు మార్గాలను సూచించినట్లు పరిశీలకులకు కలెక్టర్ తెలిపారు. అనంతరం కేటాయించిన ప్రతీ విభాగాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, కంట్రోల్ రూమ్ ఎస్ డి సి అర్.సూర్య నారాయణ, డ్వామా పిడి కె.రామచంద్ర రావు, డి ఆర్ డి ఎ పిడి , ఆర్ఎస్ డబ్ల్యు ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర్ రావు, విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారి పి.త్రినాథ రావు, డి పి హెచ్ ఈ ఓ కే.జీ.ఎన్. నరసింగ రావు, రోడ్లు మరియు భవనాలు శాఖ ఇంజనీరింగ్ అధికారి ఎస్. వేణుగోపాల్ రావు, పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాతపట్నం నియోజకవర్గంలో

# అతి చిన్న పోలింగ్ స్టేషన్ బొడ్డ గూడ

**ఎతైన కొండల మధ్య 129 ఓట్లతో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు**

**కొత్తూరు, మే 12, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం దిమిలి పంచాయతీ పరిది బొడ్డగూడ గిరిజన గ్రామంలో 129 మంది ఓటర్లు తో ఎన్నికల కమిషన్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసింది. ఈ బొడ్డగూడ గిరిజన గ్రామం మండలంలో ఎతైన కొండల మధ్య ఎటువంటి సౌకర్యం లేదు. ఈ 129 మంది ఓటర్లలో 64మంది మహిళలు,65మంది పురుష ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గం వర్గంలో 325 పోలింగ్ స్టేషన్ల లో బొడ్డగూడ పోలింగ్ స్టేషన్ అతిచిన్నది. బొడ్డగూడ గిరిజన గ్రామంలో పాఠశాల భవనం గాని ఇతర భవనాలు లేకపోవడం తో తాత్కాలికంగా ఒక పురి షెడ్ నిర్మించి అందులో ఎన్నికల కమిషన్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసింది. మొదట్లో ఈ గ్రామం వెళ్లాలంటే రోడ్డు సదుపాయం లేకపోవడంతో గతంలో ఎతైన కొండలు దిగి దిమిలి గ్రామం వచ్చి ఓట్లు వేసేవారు. సుమారు మూడు నాలుగు కిలోమీటర్లు దూరం నడిచి దిమిలి గ్రామం వచ్చి ఓటు వేయడానికి గిరిజనులు ఆసక్తి చూపేవారు కాదు. ఐతే ఐ టి డి ఎ ఈ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పిం చింది. బొడ్డ గూడ గ్రామానికి రాకపోకలకు వీలు కలిగింది. ఎన్నికల కమిషన్ ప్రతీ సారి నిర్వహిస్తున్న ఓటర్లు సవరణ లో గతమూడు ఎన్నికల నుంచి ఓటర్లు జాబితా లో చేర్పులు, మార్పులు జరగక జాబితా సంఖ్య అలాఉండడం విశేషం.

# పోలింగ్ సర్వం సిద్ధం పోలింగ్ స్టేషన్కు చేరుకున్న సిబ్బంది



**రామభద్రపురం, మే 12, మేజర్‌న్యూస్:** మండలంలో సోమవారం జరుగు సార్వత్రిక ఎన్నికలు అన్ని ఏర్పాట్లు పూర్తి శేషమని తాసిల్దార్ ఆకుల సులోచనారాణి తెలిపారు 42 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని ఆరురూట్లు విభజించమని తెలిపారు పోలింగ్ స్టేషన్ వద్ద విస్తృతంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని అని తెలిపారు పోలింగ్ ప్రశాంతంగా జరిగేటట్లు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఆమె అన్నారు అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పెద్ద ఎత్తున పోలీసులు ఏర్పాటు చేశామని బొబ్బలిరూరల్ సీఐ తిరుమల రావు తెలిపారు.

# అరకులోయ నియోజకవర్గంలో డబ్బుల పంపకాలు

**అరకులోయ, మే 12, మేజర్‌న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గంలో డబ్బుల పంపకాలు మొదలయ్యాయి. ఎన్నికల ప్రచార పర్వం ముగిసిన తర్వాత డబ్బులు, మద్యం పంపిణీ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అధికార పార్టీతో పాటు ఎన్డీఏ కూటమి అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు డబ్బులు, మత్తు పానీయాలు పంచుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల కార్యకర్తలు, స్వతంత్ర అభ్యర్థుల అనుచరులు పోటీపడి ఓట్ల పండగ పేరుతో నోట్ల పండగ నడిపిస్తున్నారు. గ్రామాల్లో, మండల కేంద్రాల్లో ఈ పంపకాల కార్యక్రమంలో కార్యకర్తలు దూకుడు చూపిస్తున్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో డబ్బుతో పాటు మద్యం పంపిణీ చేస్తుండగా, మరికొన్ని ఏరియాల్లో వ్యత్యాసం కనిపిస్తోంది. దీంతో కార్యకర్తలను కొందరు నిలదీస్తుండగా సర్దుకుపోవాలని కోరుతున్నారు. డబ్బులు, మద్యం పంపిణీ కార్యక్రమంలో కార్యకర్తలు అక్కడక్కడ కక్కుర్తి పడుతున్నట్టు తెలుస్తోంది. గ్రామాల్లో, మండల కేంద్రాల్లో నాయకులు, కార్యకర్తలు కక్కుర్తి పడుతున్న విషయాన్ని తెలుసుకున్న కొందరు దీన్ని చెక్ పెట్టేందుకు కొంతమందిని వెంట పంపించి మోనిటరింగ్ చేయిస్తూ పంపకాల్లో కార్యకర్తలు చేతివాటం ప్రదర్శించకుండా చెక్ పెడుతున్నట్టు తెలిసింది.

నోటు ఇస్తేనే ఓటు అన్న పరిస్థితికి ఈ ప్రాంతం ఓటర్లు చేరడంతో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు డబ్బులు ఇచ్చి మరి ఓటు వేయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. రాజకీయ నాయకులు సిద్ధాంతాలు మర్చిపోయినట్టే, ఓటరు నైతిక విలువలు, ప్రజాస్వామిక బాధ్యతలను మరచి పోవడం వల్ల ఓటు వేయాలని ఇంటింటికి ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలకు నోటు ఎప్పుడు ఇస్తారని అడుగుతున్నారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం

**నియోజకవర్గంలో 248 పోలింగ్ బూత్‌లలో జరగనున్న ఎన్నికలు**



**పూసపాటిరేగ, మే 12, మేజర్‌న్యూస్:** నెల్లిమర్ల నియోజకవర్గంలో కొన్ని గంటల వ్యవధిలోనే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించే ఎన్నికలు సోమవారం జరగనుండడంతో పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 213548 కాగా అందులో పురుష ఓటర్లు 105613 మంది కాగా,, మహిళా ఓటర్లు 107935 మంది ఓటు వేయనున్నారు. పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే అత్యధికం కావడంతో ప్రధాన పార్టీలు కూడా మహిళా ఓటర్ల పైన దృష్టి సారించారు. మొత్తం ఓటర్లలో ఉన్న వారు కూడా వలస ఓటర్లు 30% మంది ఉపాధి కోసం వెళ్లడంతో వారిని కూడా రప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే గ్రామాల్లో ప్రధాన పార్టీలకు చెందిన వారు ఎవరి పార్టీలకు చెందిన వారిని వారు ప్రసన్నం చేసుకోగా,ప్రధాన పార్టీలు గెలుపును నిర్దేశించాలంటే వలస ఓటర్ల పైనే ఆధారపడి ఉన్నాయి. దీనితో ఏ ఒక్కరిని విడిచిపెట్టకుండా రప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. సమీప ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను వాహనాలు పెట్టి మరి స్వగ్రామాలకు తీసుకొచ్చే చర్యలు చేపట్టగా, సుదూర ప్రాంతాల్లో ఉన్న వారిని ఫోన్ పేలు చేసి మరి రప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా నియోజకవర్గంలో 248 పోలింగ్ కేంద్రాలు ఉండగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు తాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు,దివ్యాంగుల కోసం ప్రత్యేక వీలు చైర్లు వంటి సదుపాయాలను కల్పించే చర్యలను చేపట్టారు. పోలింగ్ కేంద్రాల్లో సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్క ఓటర్ ను కూడా ఓట్లు వేయించేందుకు ప్రధాన పార్టీలు కూడా శక్తి వంచన లేకుండా పనిచేస్తుండగా, ఎన్నికల అధికార సిబ్బంది కూడా ఓటింగ్ సర్లే పెంచేందుకు చర్యలు చేపట్టారు. అభ్యర్థుల భవితవ్యం తేల్చే ఎన్నికలు జరగనుండడంతో ఓటింగ్ శాతం ఏ మేరకు ఉంటుందో వేచి చూడాల్సిందే మరి.

# భీమిలి నియోజకవర్గంలో 359 కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి



**భీమునిపట్నం, మే 12, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గంలో 359 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం పోలింగ్ కు ఏర్పాట్లు జరిగాయని ఎన్నికల అధికారి భాస్కర్ రెడ్డి తెలిపారు. భీమిలి లో 3,63,013 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగిం చుకుంటారు. భీమిలిలో అత్యధికంగా మహిళా ఓటర్లు 1,84,908 మంది, పురుషులు 1,78,090 మంది ఇతరులు 15 మంది ఉన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో పిఓ, ఏపీఓ, ఓపిఓ 4 ఇతరులు 9 మంది చొప్పున ప్రతి పోలింగ్ బూత్ కు సిబ్బందిని నియమకం చేశారు. పోలీసులు, ఆరోగ్య సిబ్బంది బూత్ ల్లో ఉంటారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. భీమిలి నియోజకవర్గం రాష్ట్రంలో అతిపెద్ద నియోజకవర్గం గా విశాఖపట్నం సిటీ లో వరకు ఉంది. పోలింగ్ బూత్ లకు ఎన్నికల సిబ్బంది వచ్చి చేరుకున్నారు.

# నేడు అభ్యర్థుల భవితను కోరే పోలింగ్

**తెర్లాం, మే 12, మేజర్‌న్యూస్:** ఐదేళ్ల పరిపాలనకు.. ప్రజా సేవకు అంకిత భావంతో పనిచేస్తా మని .. అసెంబ్లీ సాక్షిగా సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థుల భవతను నిర్ణయించే పోలింగ్ నేడు జరుగనుంది.. ఈ పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు మధ్య జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు పైన ఇదివరకే పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. మునుపెన్నడూ లేని విధంగా పోలీసు యంత్రాంగం అప్రమత్తమై ప్రజలకు అన్ని రకాల ఏర్పాట్లు పైన దృష్టి సారించడం గమనించ దగిన విషయం. సమస్యాత్మక గ్రామాలలో జరుగు పోలింగ్ కు అదనపు పోలీసు బలగాలను మోహరింపు జేశారు. జిల్లా ఎస్. పి. దీపికా పాటిల్ ఎన్నికలకు సంబంధించి పోలీస్ యంత్రాంగాన్ని కి నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా సాగడానికి సరైన చర్యలు తీసుకోవడం పైన సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నుంచి ఆమె తీసుకున్న భద్రతా ఏర్పాట్లు పై దృష్టి సారించి ఎన్నికల నియమావళి నీ పాటించే విధంగా ఆమె చర్యలు తీసుకోవడం పైన ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జరుగు పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగి విజయ వంతం చేసేందుకు ప్రజలు సహకరిస్తే ఆమె శత శాతం కృతకృత్యులయారని అనుకోవడంలో ఏమాత్రం సందేహం లేదు. మరి ఈ ఒక్కరోజు ఆమె ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని విజయ వంతం గా జరగాలని కోరు కుందా మా..మరి..!

# వంశధార నది తీరంలో భారీ ఎత్తున మద్యం పట్టివేత



**కొత్తూరు, మే 12, మేజర్‌న్యూస్:** ఎన్నికల సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం కుంటిభద్ర వంశధార నదీ తీరంలో భూమిలో రహస్యంగా నిల్వ చేసిన 40 బాక్స్‌ల్లో 1920 మద్యం బాటిల్స్‌ను సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జయరాం రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ కె శ్రావని పట్టుకొన్నారు. వీటి విలువ 3.45 లక్షల

రూపాయలు ఉంటుందని వారు వెల్లడించారు. ఈ మద్యం ఒడిశా నుండి తీసుకొని వచ్చి నిల్వ చేసినట్లు వెల్లడించారు.మద్యం దాడుల్లోసిబ్బంది సంతోష్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలు మన లక్ష్యం

## : ఎస్. పి, జి ఆర్ రాధిక

**నరసన్నపేట, మే 12, మేజర్‌న్యూస్:** అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నిస్పాక్షిక, ప్రశాంత ఎన్నికలు మన లక్ష్యమని ప్రతి ఒక్క పోలీసు ఉద్యోగి తన కర్తవ్య నిర్వహణలో ఎటువంటి వివాదాలకు త్రోవ లేకుండా ఎన్నికల విధులను నిర్వహించాలని జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ జి ఆర్ రాధిక నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బందికి సూచించారు. నిర్భయంగా ప్రతి ఒక్కరు ఓటు వేసేందుకు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం కృషిచేస్తుందని, దానికి తగ్గట్టుగా సిబ్బంది విధి నిర్వహణలో బాధ్యత వహించాలని ఏ రాజకీయ పక్షానికి అనుకూలంగా వ్యవహరించవలసిన అవసరం లేదని, అనవసరపు విషయాలలో జోక్యం చేసుకోకుండా విధులు నిర్వహించుకోవాలని, లేనియెడల కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, పోలీస్ సిబ్బంది.

అయితే ఎన్నికల నియమావళి నిబంధనలతో పాటు శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయని అందువల్ల బాధ్యతాయుతంగా ఎన్నికలనిర్వహణలో సిబ్బంది పాల్గొవాలని సూచించారు.



**మక్కువ, మే 12, మేజర్‌న్యూస్:** సోమవారం నాడు జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్కు సర్వం సిద్ధం చేశారు. మండలంలోని 53 పోలింగ్ కేంద్రాలకుగాను పురుషులు 20,818 మంది స్త్రీలు 21,439 మంది మొత్తంగా

# పోలింగ్కు సర్వం సిద్ధం

42,257 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నారు. ఇప్పటికే అభ్యర్థులకు ఓటు హక్కు స్లిప్ లను ఆయా బూతుల పరిధిలో వేసేందుకుగాను అందజేయడం జరిగింది.

స్థానిక యస్సై పి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాలు వద్ద సిబ్బందితో పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. సోమవారం ఓటింగ్ ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. సెక్టోరియల్ అధికారులు పర్యవేక్షణలో వారికీ పూర్తి స్థాయిలో మౌలిక వసతులును కల్పించడం జరిగింది.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన యస్సై నరసింహమూర్తి

**మక్కువ, మే 12, మేజర్‌న్యూస్:** మండలపరిదిలోని పనసభద్ర పంచాయతీ లోగల ఆలగురువు, దిగువమెండంగి పోలింగ్ కేంద్రాలను స్థానిక యస్సై పి నరసింహమూర్తి ఆదివారం పరిశీలిం చారు. మండలం మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల జాబితాలో ఉండటంతో సిబ్బం దికి పలు సూచనలు సలహాలును చేశారు. అంతేకాకుండా సిబ్బందిని అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తక్షణమే తీసుకురావాలన్నారు. ఓటర్ల పట్ల మర్యాద పూర్వకంగా మెలగాలన్నారు. వృద్ధులు, వికలాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఐశ్రీ వ్యాన్ ఢీకొని ఒకరు మృతి

**రామభద్రపురం, మే 12, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆరీక తోట జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడకక్కడే మృతిచెందారుఅ ని ఎస్సై జ్ఞాన ప్రసాద్ కథనం ప్రకారం ముచ్చర్లవలస గ్రామానికి చెందిన బొడ్డు జగన్మోహన్రావు 40 సంవత్సరాలు మోటార్ బైక్ పై వస్తుండగా వెనుక నుంచి వస్తున్న ఐశ్వర్యావేనుఢీకొని తలకి బలమైన గాయముతగలడంతో అక్కడికక్కడ మృతి చెందినట్లు తెలిపారు మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు కలరు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాడింగి కమ్యూనిటీ హెల్త్ హాస్పిటల్ తరలించినట్లు ఎస్సై జ్ఞాన ప్రసాద్ తెలిపారు.

## పోలింగ్ సామాగ్రి పంపిణీపై

# వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

**బొబ్బిలి, మే 12, మేజర్‌న్యూస్:** పోలింగ్ సామాగ్రి పంపిణీ పంపిణీ పై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సంబంధించిన అధికారులు ను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆదివారం బొబ్బిలి నియోజకవర్గం నకు సంబంధించిన ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసేందుకు గ్రోత్ సెంటర్ లో గుల ఆర్డీవో కార్యాలయం సమీపంలో ఉన్న ఖాళీ స్థలం లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అక్కడకు వచ్చి నియోజకవర్గం లోని ఆయా పోలింగ్ కేంద్రాలకు సకాలంలో ఎన్నికల సామాగ్రి,ఆయా పోలింగ్ అధికారులు, సిబ్బంది చేరుకునేలా చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు.



# ఉపాధ్యాయిని నాగజ్యోతికి దార్ల బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంస




**రావికమతం, మే 12, మేజ ర్న్యూస్:** మండ లంలో కొత్త కోటకు చెందిన ఉపాధ్యాయిని పిఎం వి నాగజ్యోతి కి దార్ల బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంస పత్రం పంపింది. మాతృ దినోత్సవం పురస్కరించుకొని ఈ ప్రశంసను పంపినట్లు పేర్కొంది. ఉపాధ్యాయునిగా, సంఘ సేవకురాలిగా క్రీడాకారిణి గా నాగజ్యోతి పలు అవార్డులను కైవసం చేసుకుంది. ఈమె కుమార్తె సాహితి స్విమ్మింగ్ లో అంతర్జాతీయ స్థాయిలో పోటీలో పాల్గొని అవార్డులు సొంతం చేసుకుంది. ప్రధానమంత్రి చేతులు మీదుగా సాహస బాలిక అవార్డును తీసుకుంది. వీటన్నిటిని పరిగణలోకి తీసుకున్న దార్ల బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ మాతృ దినోత్సవం సందర్భంగా ప్రశంస పత్రం పంపింది.

# పోలింగ్ కు సర్వం సిద్ధం: ఆర్ఓ అభిషేక్

**అరకులోయ, మే 12, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి సర్వం సిద్ధం చేసినట్టు అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ తెలిపారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో చేపట్టిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఈనెల 13వ తేదీ సోమవారం జరగనున్న సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆయన చెప్పారు. పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాల కల్పన, ఎన్నికల అధికారులు, సిబ్బంది నియామకాలు, ఎన్నికల సామాగ్రి తరలింపు, వాహనాల సౌకర్యాల ఏర్పాటు తదితర వంటి కార్యక్రమాలన్నీ పూర్తి చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలను వేసవి తీవ్రతను తట్టుకునేలా ఏర్పాట్లు చేశామని, ఓటరుకు ఎటువంటి అసౌకర్యం, అవాంతరాలు లేకుండా ఓటు వేయడానికి వీలుగా అన్ని పోలింగ్ స్టేషన్లలో అత్యుత్తమ సౌకర్యాలు అందించినట్టు ఆయన తెలిపారు. వివాదాలకు ఆస్కారం లేకుండా, పోలింగ్ ప్రక్రియ స్వేచ్ఛాయుత వాతావరణంలో, ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆయన వివరించారు. ఎన్నికల సామాగ్రి, ఎన్నికల అధికారులు, సిబ్బందిని తరలించడానికి 48 బస్సులు,



88 జీపులను ఏర్పాటు చేశామన్నారు. 1786 మంది అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నట్టు ఆయన తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని రెండు లక్షల 46 వేల నాలుగు మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఆయన చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశామని, పోలింగ్ ప్రక్రియ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటలకు ముగుస్తుందని రిటర్నింగ్ అధికారి అభిషేక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వివిఎస్ శర్మ, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు సహాయ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పి.డి.ఎం.ఎస్. యాప్‌లో పోలింగ్ శాతం నమోదు

**విజయనగరం బ్యూరో, మే 12, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం సేకరించేందుకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశాల మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. పోల్ డే మేనేజ్ మెంట్ సిస్టం అనే యాప్ ద్వారా పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు ఆయా నియోజకవర్గాల నుంచి పోలింగ్ శాతం నమోదు చేసేలా ఏర్పాట్లు చేసారు. ఆయా పోలింగ్ కేంద్రాల నుంచి పి.ఓ.లు, సెక్టార్ అధికారులు యీ యాప్ లో పోలింగ్ వివరాలు చేస్తారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఈ.ఓ. రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక కంట్రోల్ రూం ద్వారా ఆయా నియోజకవర్గాల పోలింగ్ వివరాలు సేకరించేందుకు 35 మంది సచివాలయ సిబ్బందితో ఏర్పాట్లు చేసారు. ఈ విభాగం పోలింగ్ ముందు రోజు ఆదివారం నాడు ఎన్నికల సిబ్బంది ఆయా కేంద్రాలకు చేరుకున్నదీ లేనిదీ, పోలింగ్ కు



అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసిందీ లేనిదీ తెలుసుకొని నివేదిస్తారు. ఆయా సమాచారాన్ని యాప్ లో నమోదు చేసేలా ఎన్నికల సిబ్బందికి అవసరమైన సూచనలు చేస్తారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఈ.ఈ. బంగారు నాయుడు పి.డి.ఎం.ఎస్. విభాగంలో పోలింగ్ నమోదును పర్యవేక్షిస్తున్నారు.

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**నరసన్నపేట, మే 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల సామగ్రి, ఈవీఎం, వివి పేట్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఆదివారం ఉదయం పరిశీలించారు. సిబ్బందికి అందించే పోలింగ్ మెటీరియల్ అందజేసే ప్రక్రియలో అవరోధాలు లేకుండా పలు సూచ నలు సలహాలు చేశారు. ఎన్నికల సిబ్బంది బాధ్యతాయుతంగా విధులను నిర్వ హించాలని, రీపోలింగ్ లేకుండా ఎన్నికలు సామరస్య వాతావరణంలో నిర్వ హిం చాలని, పిఓ, ఏపీఓ విధులను సక్రమంగా నిర్వహించి ఎన్నికలను ఎటువంటి అవ రోధ ప్రక్రియ లేకుండా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల అధికారులకు బా ధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ఎటువంటి అలసత్వం లేకుండా విధి నిర్వహణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుది ట్టంగా అమలు చేయాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్ర తి ఒక్కరు కృషి చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. ప్రజలందరూ ఎటువం టి భయాందోళనలకు గురి కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరూ పోలింగ్ స్టేషన్లో చేరుకొని పోలిం గ్ సిబ్బందికి సహకరిస్తూ ఓటును వినియోగించు కోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

**లక్కవరపుకోట, మే 12, మేజర్‌న్యూస్:** మండలం లో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అధికారులు సర్వము సిద్ధం చేసారు ఆదివారం సాయంత్రానికే సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు ఓటు వేసే అవకాశం ఎన్నికల కమీషన్ కల్పించింది సిబ్బంది కి ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలింగు కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ ప్రసాదరావు ఎంపీడీఓ రూపేస్ లు తెలిపారు సి సి టీవీ నిఘా మధ్య పోలింగ్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికలను పర్య వేక్షణ ఉంటుంది అని ఎటువంటి ఘర్షణలు అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతముగా ఎన్నికలు నిర్వహించేందుకు అందరం సహకరించాలని



ప్రజలకు అధికారులు విజ్ఞప్తి చెస్తున్నారు రపు ఏడూ నుంచి సాయంత్రం ఏడువరకు పోటీ చేసే అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్స్ లోకి చేరనుంది

# ఓటేసే సమయం ఆసన్నమైంది



**నరసన్నపేట, మే 12, మేజర్‌న్యూస్:** ఓటర్లు ఆత్రుత తో ఎదురుచూసే మే 13వ తేదీ వచ్చేసింది. నాయ కులు తలరాతలు రాసే ఓటు వేసే సమయం ఆసన్నమైనది. సా మాన్యుడు వేసే ఐదు సెకండ్ల ఓటు ఐదు సంవత్సరాలు అధికారాన్ని కట్టబెట్టే ఓటు, ఐదు సంవత్సరాలు మనల్ని పాలించేఓటు, భవిష్యత్తు తరాలను నిర్ణయించే ఓటు, నీ చేతిలో ఉంది. ఆలోచించి ఓటు వేస్తేనీకు నచ్చే నాయకుడితోపాటు మెచ్చే పాలన వస్తుంది. ఆలోచించకుండా మత్తుకి మందుకి నోటుకు బానిసై నువ్వు వేసే ఓటు ఐదు సంవత్సరాలపాటు నీ నెత్తిన నాట్యం చేస్తుంది. ఐదు నిమిషాలు నిన్ను అభ్యర్థించే నాయకుడు నీవు వేసే ఓటుతో అధికారం చేజిక్కించుకుని, అయిదు గంటల పాటు వెయిట్ చేయించి, ఐదు సెకండ్లు కూడా నీకు సమయం ఇవ్వకుండా నిన్ను మనిషిగా కూడా గౌరవించని ఓ సామాన్య వాటర్ ఆలోచించి ఓటు వేయ్ నీ భవిష్యత్తుకు బాట వెయ్యి.. ఓటు మాత్రం తప్పకుండా వెయ్.. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నువ్వున్న చోటే నీ గ్రామంలోని నిన్ను పాలించేందుకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడమైనది మర్చిపోకుండా ఓటు వెయ్.... ఈసారి భారీగా ఓటు నమోదు అయ్యే అవకాశం : ఏపీకి పోటెత్తుతున్న ఓటర్లు.ఈ సారి భారీగా పోలింగ్ నమోదయ్యే అవకాశం. 2019 ఎన్నికల్లో 79.84 శాతం పోలింగ్ . ఈసారి 83 శాతం పోలింగ్ నమోదవ్వొచ్చని ఈసీ అంచనా.ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి భారీగా ఓటర్లు.ఓటింగ్ శాతం పెరుగుతుందని అన్ని పార్టీల అంచనా. ఇప్పటికే భారీగా నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్లు .నేడు 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాలకు పోలింగ్ .ఓటు హక్కు వినియోగించుకోనున్న 4.41 కోట్ల మంది ఓటర్లు.169 నియోజకవర్గాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్.అరకు, పాడేరు, రంపచోడవం నియోజకవర్గాల్లో సా.4 గంటల వరకే పోలింగ్.పాలకొండ, కురుపాం, సాలూరులో సా. 5 గంటల వరకు పోలింగ్.

# భారీ వర్షంలో ఎన్నికల సామాగ్రి తరలింపు



**అరకులోయ, మే 12, మేజర్‌న్యూస్:** భారీ వర్షంలో ఎన్నికలకు సం బంధించిన ఏర్పాట్లు ఆదివారం పగడ్బందీగా జరిగాయి. జోరుగా కురు స్తున్న వర్షంలో ఎన్నికల సామాగ్రిని పోలింగ్ స్టేషన్లకు తరలించారు. ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురుస్తున్న వర్షంలో ఎన్నికల సిబ్బంది తడిచి తడిచి ముద్దవుతూనే ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తీసుకుని వెళ్లారు. కుండ పోత వర్షాన్ని లెక్కచేయకుండా తడుస్తూ, పరుగులు పెడుతూ బాధ్యతగా ఎన్నికల సరళిని నిర్వహించారు. కొంతమంది మాతృమూర్తులు తమ బిడ్డలను చంకన ఎక్కించుకొని తడిచి తడిచి ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారీ వర్షం కారణంగా ఎన్నికల సిబ్బంది స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక టెంట్ల వద్ద, చెట్ల మాటున, తహసిల్దార్ కార్యాలయ భవనం ముంగిట గంటకు పైగా వేచి ఉండాల్సి వచ్చింది. ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రారంభమైన సమయంలో వాతావరణం అనుకూలించకపోవడంతో ఎన్నికల సిబ్బంది గంటల తరబడి నిరీక్షించక తప్పలేదు. అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని ఎన్నికల అధికారులు, సిబ్బంది స్వీకరించిన అనంతరం ఇక్కడ ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమం మొదలయింది. ఉదయం 7 గంటల సమయంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఎం.విజయ సునీత, సాధారణ పరిశీలకులు కె. వివేకానందన్ సమక్షంలో రిటర్నింగ్ అధికారి అభిషేక్ స్ట్రాంగ్ రూమ్ లను తెరిచి ఈవీఎంల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జోరుగా కురుస్తున్న వర్షంలో ఇక ఏం చేయాలో పాలు పోక నిరీక్షిస్తున్న సమయంలో వరుణుడు కరుణించడంతో ఎన్నికల సామాగ్రి తరలింపు ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. జోరు వానలో రిటర్నింగ్ అధికారి, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఎన్నికల సిబ్బందితో మాట్లాడుతూ, బాధతో అటుగా ఇటుగా తిరుగుతూ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, తరలింపు తదితర వంటి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# ఐదేళ్లకు ఓటు బేరం కుదిరింది



**నరసన్నపేట, మే 12, మేజర్‌న్యూస్:** దిగజా రుతున్న ప్రజా స్వామ్య విలువలు ఆలో చింపజ స్తున్న గేటుకు వేలాడదీసే బోర్డ్, ఆరు ఓట్లు అమ్మబ డును అంటూ ప్రకటన, మనల్ని పాలించే అధికా రాన్ని కట్టబెట్టేఓటు విలు వ వెలకట్టలేనిది. ప్రచార ఆర్భాటాలతో ఆకట్టుకు నేందుకు విపరీత ప్రయత్నాలు చేసి, థాయిలాలకు తెరలెత్తి, ఓటర్ అన్నను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నించిన అభ్యర్థులు చివరి అంకం ఓటుకు నోటు ప్రయత్నంతో తీవ్రస్థాయికి చేరి చివరి అంకానికి చేరుకుంది. ఓటర్ అన్న తీర్పు ఎటువైపు తేల్చేందుకు ఎన్నికల సంఘం తన శాయశక్తుల ప్రయత్నించి సామాన్యు డు ఓటు హక్కు కోసం తీవ్ర ప్రయత్నాలు చేసింది. ఓటు మిషన్తో సిద్ధంగా ఉంది అయితే ఆ ఓట్లు అమ్ముకున్న ప్రజలు మాత్రం అపహస్యం చేసేటటువంటి ప్రయత్నం కనిపిస్తుంది.

ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తూ ఓటు కొనుక్కు నేందుకు ప్రయత్నిస్తున్న నాయకులు, వాటిని అమ్ముకుంటున్న ఓటర్లు. నిలువరిం చలేని యంత్రాంగము ఎటు పోతుందో ఈ ప్రజాస్వామ్య దేశం. ప్రజలందరి సామూహిక కార్యాచరణ కోసంఉమ్మడి ప్రయోజనాలు నెరవేర్చేందుకు ప్రజాస్వా మ్య ప్రభుత్వాలను ఏర్పాటు చేసే సదాశయంతో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పిన మహనీయుల త్యాగఫలం విఫలమవుతుంది.

# ఖచ్చితంగా, వేగంగా నివేదికలు అందజేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

**విజయనగరం బ్యూరో, మే 12, మేజర్‌న్యూస్:** పోలింగ్ రోజు ఇచ్చే నివేదికలను ఖచ్చితమైన వివరాలతో, వేగంగా అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రోజు మేనేజ్‌మెంట్ వ్యవస్థపై ఆదివారం రాత్రి సమీక్షించారు. అక్కడి అధికారులు, సిబ్బంది ఎన్నికల రోజు చేయాల్సిన విధులు, పాటించాల్సిన నిబంధనలను వివరించారు. ఆదివారం రాత్రికే అన్ని పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయించాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలవద్ద ఓటర్ గుర్తింపు కార్డులకు సంబంధించి, ఎలా ఓటు చేయాలి తదితర వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ రోజు ఇచ్చే నివేదికలు ఎంతో కీలకమని, ఖచ్చితమైన సమాచారంతో వేగంగా వాటిని రూపొందించి అందజేయాలని సూచించారు. సోమవారం ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ జరిగేలా అన్ని పోలింగ్ కేంద్రాల సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. మాక్ పోల్ పూర్తి అయినట్లు అన్ని పోలింగ్ కేంద్రాలనుంచి నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఉదయం 7 గంటలకే అన్ని కేంద్రాల్లో పోలింగ్ ప్రారంభం అయినట్లు కూడా రిపోర్టులు తెప్పించాలని చెప్పారు. ఉదయం 9 గంటలు నుంచీ ప్రతీ 2 గంటలకు ఓటింగ్ శాతాన్ని తీసుకోవాలని, పోలింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఈ వివరాలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఎన్నికల రోజు మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఇన్‌ఛార్జి, డిప్యూటీ సిఇఓ కె.రాజ్‌కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది వెబ్ కాస్టింగ్‌ను పరిశీలించిన కలెక్టర్ వెబ్ కాస్టింగ్ ప్రక్రియను జిల్లా



కలెక్టర్ పరిశీలించారు. ఆదివారం రాత్రి కంట్రోల్ రూమును ఆమె సందర్శించారు. జిల్లాలోని 362 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలతో సహా మొత్తం 1136 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. దీనికోసం 2272 సిసి కెమేరాలను అమర్చారు. వీటి ద్వారా ఆయా కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుంచే పరిశీలించనున్నారు. ఈ ప్రక్రియ ఆదివారం సాయంత్రానికే ప్రారంభమయ్యింది. కంట్రోల్ రూములో నియోజకవర్గాల వారీగా వెబ్ కాస్టింగ్ కోసం ఏర్పాటు చేసిన ఏడు టివిల్లో, పోలింగ్ బూత్‌ల కార్యకలాపాలను కలెక్టర్ తిలకించారు. పోలింగ్ రోజు ఎక్కడా ఎటువంటి సాంకేతిక సమస్యా తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పోలింగ్ సామాగ్రి సిద్ధం

పోలింగ్ కేంద్రాలకు సామాగ్రిని తరలించే కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం ఆదివారం చేపట్టింది. పోలింగ్ సామాగ్రిని సాయంత్రం నాటికి నగరం నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో పంపించేశారు. (మేజర్‌న్యూస్-విశాఖపట్నం)













# సొంతూళ్ళకు పయనం

ఎన్నికల వేళ.. ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. సోమవారం ఎన్నికల పోలింగ్ కావడంతో.. తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు ప్రజలు సొంతూళ్ళకు పయనమవడంతో.. బస్సులు కిక్కిరిసిపోయాయి. కిక్కిరిసిపోయిన బస్సుల్లోనే.. ఓటు హక్కు వున్న ప్రజలు తమ సొంతూళ్ళకు పయనమయ్యారు.(మేజర్‌న్యూస్-విశాఖపట్నం)











